## విలేకరులు కావలెను

హిందుస్థాన్ మీడియా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జులు, మండలాలవారిగా విలేకరులు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి
9000306455



hindustanmedia333@gmail.com APTEL / 2004 / 19136

# హిందుస్థాన్ మీడియా

తెలుగు దిన పత్రిక

సామాన్యుడి నేస్తం








ఎడిటర్ : తాడెం. ప్రశాంత్ సిద్దిపేట సంపుటి : 1 సంచిక : 10 శనివారం , మే 03, 2026, పేజీలు - 4 వెల :2/-


## ఉద్యోగులకు సీఎం రేవంత్

# నాలుగు వరాలు..

**ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు కీలక హామీలు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి**

- జూన్ 1 నాటికి హెల్త్ కార్డులు, 100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు
- వేతన సవరణపై పీఆర్సీ నివేదికను వెంటనే ఇవ్వాలని ఆదేశాలు
- ప్రభుత్వ నిర్ణయాలతో మే 5న తలపెట్టిన ధర్నాను విరమించుకున్న ఉద్యోగ సంఘాలు
- ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్,మే2**


తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు కీలకమైన శుభవార్తలు చెప్పారు. ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో శనివారం జరిగిన సమావేశంలో వారి దీర్ఘకాలిక డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. ఈ నిర్ణయాలతో సంతృప్తి చెందిన ఉద్యోగ సంఘాలు, మే 5న తలపెట్టిన ధర్నాతో పాటు ఇతర నిరసన కార్యక్రమాలను విరమించుకుంటున్నట్లు ప్రకటించాయి. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ఉద్యోగుల సేవలను సీఎం ఈ సందర్భంగా అభినందించారు.

**జూన్ 1 నాటికి హెల్త్ కార్డులు**

ఉద్యోగులందరికీ ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలన్న ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, జూన్ 1వ తేదీ నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసి కార్డులు అందజేస్తుందని స్పష్టం చేశారు.

**100 రోజుల్లో రూ.6000 కోట్ల బకాయిల చెల్లింపు**

పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే 100 రోజుల్లో రూ.6,000 కోట్లను విడుదల చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ నిధులను ఏ ప్రాధాన్యతా క్రమంలో ఎవరికి ముందుగా చెల్లించాలనే నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాలకే వదిలివేస్తున్నట్లు ఆయన తెలపడం విశేషం.



## సముద్ర గర్భంలో భారత

# త్రివర్ణ పతాకం

- అండమాన్‌లో సముద్ర గర్భంలో అతిపెద్ద జాతీయ జెండా ఆవిష్కరణ
- గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న భారత్
- 223 మంది డైవర్ల బృందంతో ఈ ఫీట్ సాధన
- పాల్గొన్న నౌకాదళం, పోలీసులు, ఇతర ఏజెన్సీల సిబ్బంది

**ఇంటర్నెట్ డెస్క్,మే2**

భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని ప్రఖ్యాత రాధానగర్ బీచ్‌లో సముద్ర గర్భంలో అతిపెద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి గిన్నిస్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. ఈ అద్భుత ఘట్టం దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ చారిత్రాత్మక ఫీట్‌ను 223 మందితో కూడిన డైవర్ల బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ బృందంలో భారత నౌకాదళం, పోలీసు సిబ్బందితో పాటు ఇతర ఏజెన్సీలకు చెందిన నిపుణులు కూడా పాలుపంచుకున్నారు. అత్యంత సమన్వయంతో వీరంతా కలిసి నీటి అడుగున త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో, సముద్రంలో ఆవిష్కరించిన అతిపెద్ద జాతీయ జెండాగా ఇది గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో అధికారికంగా నమోదైంది. ఈ ఘనతతో అండమాన్ నికోబార్ దీవుల పేరు మరోసారి ప్రపంచ యవనికపై నిలిచింది. ఈ అపురూప దృశ్యం దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపింది.

## తెలంగాణలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు

# గడువు పెంపు

- ఫీజు గడువును మే 4వ తేదీ వరకు పొడిగిస్తూ నిర్ణయం
- సోమవారం సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుకు అవకాశం
- ఆలస్య రుసుము రూ.3,000 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి



**హైదరాబాద్,మే2,**

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు గడువును తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఫీజు గడువును ఈ నెల 4వ తేదీ వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ రెగ్యులర్, ఫెయిలైన విద్యార్థులు ఎల్లుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఫీజును చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే లేట్ ఫీజును రూ.3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు మే 13వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరగనున్నాయి.

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు

- రాష్ట్రంలో కాంగ్రెస్ అవినీతి బాగా పెరిగిపోయిందని ఆరోపణ
- కాంగ్రెస్ అరాచకాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని మండిపాటు
- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్న కేటీఆర్



**హైదరాబాద్,మే2,**

కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలు, అవినీతి, కుంభకోణాలను చూసి ప్రజలు మరో ఇరవై ఏళ్లు ఆ పార్టీకి ఓటు వేయరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు.

## హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన

# సీఎం చంద్రబాబు

**హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన చంద్రబాబు**




**హైదరాబాద్,మే2,**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం చంద్రబాబు జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా కొణిదెల సాదరంగా స్వాగతం పలికారు.

# మందుబాబులకు షాక్

**తెలంగాణలో భారీగా పెరగనున్న మద్యం ధరలు!**



**హైదరాబాద్,మే2,**

తెలంగాణలో మద్యం ప్రియులకు త్వరలో షాక్ తగలబోతోంది. రాష్ట్రంలో మద్యం ధరలను పెంచేందుకు ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. పెరిగిన ఉత్పత్తి వ్యయం, డిస్టలరీల నుంచి వస్తున్న ఒత్తిళ్ల నేపథ్యంలో ఈ నెలలోనే కొత్త ధరలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ పెంపు అమలైతే ప్రీమియం బ్రాండ్ల ఫుల్ బాటిల్‌పై రూ.100 వరకు భారం పడొచ్చని అంచనా.

## ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో

# ఐఈడీ పేలుడు

**ఈ ఘటనలో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మృతి, మరొకరికి గాయాలు**




**ఇంటర్నెట్ డెస్క్,మే26**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు గతంలో అమర్చిన శక్తిమంతమైన ఐఈడీ (ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్) పేలడంతో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో జవాను తీవ్రంగా గాయపడ్డాడు. మందుపాతరలు తొలగించే ఆపరేషన్ (డీమైనింగ్) నిర్వహిస్తుండగా శనివారం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, కాంకేర్-నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దుల్లో భద్రతా బలగాలు డీమైనింగ్, ఏరియా డామినేషన్ ఆపరేషన్లు చేపట్టాయి.

## బెంగాల్‌లో బీజేపీ

# గెలుస్తుందన్న ఎగ్జిట్ పోల్స్

**ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తోసిపుచ్చిన మమతా బెనర్జీ**



**ఇంటర్నెట్ డెస్క్,మే2**

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధిస్తుందన్న ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలను ఆమె తోసిపుచ్చారు. కౌంటింగ్ ఏజెంట్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, టీఎంసీ తప్పకుండా ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని, 2021, 2024లోనూ అలాగే చేశాయని అన్నారు. స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేయడానికే ఎగ్జిట్ పోల్స్ తప్పుడు ప్రచారాలని ఆరోపించారు. ఇప్పుడు కూడా అదే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.

# పన్నెండేళ్లుగా నిరుపయోగంగా పాఠశాల భవనం

## యునాని ఆసుపత్రికి కేటాయించాలని ప్రజల డిమాండ్

మద్దూరు, సిద్దిపేట జిల్లా హిందూస్థాన్ మీడియా

ప్రభుత్వ ఆస్తులు ప్రజా ప్రయోజనాల కోసం వినియోగపడాలి. కానీ, సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న ఎస్సీ బాలుర ప్రాథమిక పాఠశాల భవనం గత 12 ఏళ్లుగా మూతపడి, నిరుపయోగంగా దర్శనమిస్తోంది. ఒకవైపు ప్రభుత్వ భవనం వృథాగా పోతుంటే, మరోవైపు ప్రజలకు వైద్యం అందించే ఆసుపత్రి స్థలాభావంతో కొట్టుమిట్టాడుతోంది.ఇరుకు గదిలో యునాని వైద్యంప్రస్తుతం మండల కేంద్రంలోని యునాని ఆసుపత్రిని స్థానిక ఆరోగ్య కేంద్రంలోని ఒక చిన్న గదిలో నిర్వహిస్తున్నారు. నిత్యం వచ్చే రోగుల సంఖ్యకు అనుగుణంగా అక్కడ కనీస సౌకర్యాలు కల్పించడం సిబ్బందికి సవాలుగా మారింది. మందుల నిల్వకు, రోగుల తనిఖీకి తగినంత స్థలం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వృథాగా ఉన్న పాఠశాల భవనందాదాపు పుష్కర కాలంగా ఖాళీగా ఉన్న ఎస్సీ బాలుర పాఠశాల భవనం ప్రస్తుతం పిచ్చిమొక్కలతో నిండిపోయి ఉంది. ఈ భవనం ఆరోగ్య కేంద్రానికి అత్యంత సమీపంలోనే ఉండటం గమనార్హం. ఈ ఖాళీ భవనాన్ని యునాని ఆసుపత్రికి కేటాయిస్తే, రోగులకు మెరుగైన సేవలందించే అవకాశం ఉంటుందని గ్రామస్తులు బలంగా కోరుతున్నారు.



**-సర్పంచ్ స్పందన**

ఈ సమస్యపై గ్రామ సర్పంచ్ దామర మల్లేశం స్పందిస్తూ 'నిరుపయోగంగా ఉన్న పాఠశాల భవనం వల్ల ప్రభుత్వ ఆస్తి వృథా అవుతోంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఆ భవనాన్ని యునాని ఆసుపత్రికి మార్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆరోగ్య అవసరాలకు ప్రాధాన్యత ఇస్తాం." అని తెలిపారు.

**-ప్రజల విజ్ఞప్తి**

ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలు ఇలా పాడుబడకుండా, ప్రజావసరాలకు ఉపయోగపడేలా జిల్లా యంత్రాంగం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని మద్దూరు మండల ప్రజలు కోరుతున్నారు. ఆసుపత్రి మార్పిడి జరిగితే మద్దూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా యునాని వైద్యం మరింత చేరువవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# చేర్యాల కోర్టు నూతన న్యాయమూర్తిగా శ్రీరామ్

## బాధ్యతల స్వీకారం: బార్ అసోసియేషన్ ఘన స్వాగతం

చేర్యాల, మే 2:హిందూస్థాన్ మీడియా

చేర్యాల పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతనంగా విచ్చేసిన న్యాయమూర్తి శ్రీరామ్ గారికి స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పూలమాలలతో న్యాయమూర్తిని సాదరంగా ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

**-న్యాయం వేగంగా అందాలి: ఆరెల్ల వీరమల్లయ్య**

ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరెల్ల వీరమల్లయ్య మాట్లాడుతూ, నూతన న్యాయమూర్తి రాకతో చేర్యాల ప్రాంత ప్రజలకు న్యాయం మరింత వేగంగా చేరువవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని పెంపొందించే విధంగా సేవలు అందించాలని, కోర్టు వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహించి కేసుల పరిష్కారం త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆయన కోరారు.?ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి మేరుగు రమేష్, సహాయ కార్యదర్శి పొన్నం సురేష్, కోశాధికారి గుస్క



వెంకటేశం మరియు ?సీనియర్ న్యాయవాదులు: భూమి గారి మనోహర్, బూర్గు యాదగిరి గౌడ్, ఆరెల్ల మహేందర్, తాటికొండ ప్రణిత్, గూడెం శ్రీధర్, పర్వతం రాములు, అంకని సురేందర్, దర్శనం ప్రశాంత్, రిక్కల రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొని నూతన న్యాయమూర్తిని సత్కరించారు.

# ఇటుక బట్టీలలో అక్రమ బెల్ట్ షాప్

**-గుట్ట మీద గుడి,గుట్ట కింద మద్యం అమ్మకాలు..**
**-కిరాణా షాపు మాటున బెల్టు షాప్..**
**-ఇటుక బట్టీలలో పనిచేసే కూలీల కుటుంబాలలో కలహాలు..**
**-ఆగ్రహానికి గురవుతున్న ఇటుక బట్టి యజమానులు..**

ఆదిలాబాద్ మే02హిందూస్థాన్ మీడియా

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలో జన్నారం నుండి మంచిర్యాల్ వెళ్లేటప్పుడు ఎడమవైపున ప్రధాన రహదారికి అనుకొని కొన్ని మట్టి ఇటుక బట్టీలు కొనసాగుతున్నాయి.ఇందులో ఆసిఫాబాద్ జిల్లా మారుమూల ప్రాంతాల నుండి గిరిజనులు బీహార్ ఒరిస్సా నుండి వచ్చినటువంటి పేదవారు ఇటుక బట్టీలలో ఎండ,వాన వాతావరణాన్ని తట్టుకొని చంటి పిల్లలను తీసుకువచ్చి పనిచేస్తుంటారు.ఇటుక బట్టీలలో పనిచేయాలంటే కుటుంబ సమేతంగా వచ్చి వారు సీజన్ ముగిసే వరకు పిల్లాపాపలతో కూడి ఇక్కడ పనిచేస్తుంటారు.కానీ ఇటుక బట్టిల దగ్గర ఒక కొండపైన ఓ గుడి ఉంది.అక్కడ నిత్యం భక్తులు వస్తూపోతూ ఉంటారు.అక్కడ ఓ వ్యక్తి గుట్ట కింద భూమిని ఆక్రమించి కిరాణాషాపు మాటున అక్రమ బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు ఇటుక బట్టి యజమానులు తెలిపారు.ఈ యజమాని పని నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటాడు. యజమానురాలు వేరే చోట ప్రైవేటు ఉద్యోగం చేస్తుంది.ఇక్కడ వచ్చిన గోల ఏమిటంటే పాఠశాలకు వెళ్ళేటటువంటి చిన్న పిల్లలను ఆ కిరణ్ షాపులో కూర్చుండబెట్టి మద్యం అమ్మకాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.దీనితో ఎప్పుడు పడితే అప్పుడే ఇటుక బట్టీలలో పనిచేసేటటువంటి కూలీలు అక్కడికి వెళ్లి తాగుతూ గొడవలకు దిగుతున్నారని,పని చేయకుండానే కాలయాపనం చేస్తున్నారని,ఇటుక బట్టి యజమానులు ఇప్పటికీ సంబంధించిన అధికారులకు విన్నవించుకున్న చర్యలు మాత్రం తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటుక బట్టీలలో కూలీలు మద్యం సేవించి ఏమైనా గొడవలకు పాల్పడితే ఎవరి బాధ్యత,ఇక్కడి నుండి బెల్టు షాపులను తీసివేయాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై కొంతమంది ఇటుక బట్టి యజమానులు మా ప్రతినిధి దృష్టికి తీసుకురాగా అక్కడికి వెళ్లి పరిశీలించగా ఆ కిరణ్ షాప్ లో పాఠశాలకు వెళ్లేటటువంటి చిన్న బాలున్ని కూర్చుండబెట్టి మద్యం అమ్మకాలు చేపడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది.ఈ విషయమై యజమానిని ప్రశ్నించగా నేను వేరే చోట పని చేస్తాను మా భార్య ఒక షాపులో పని చేస్తుంది.ఆ కిరణ్ షాప్ లో కూర్చున్నది మా అబ్బాయి. కూలీలు మా దగ్గరికి వస్తేనే మేము మద్యం ఇస్తున్నాము కానీ మేము అక్కడికి వెళ్లి మద్యం ఇస్తలేము కదా అన్న డొంక తిరుగుడు సమాధానాలు ఇవ్వడం ఆశ్చర్యకరం ..ఏది ఏమైనా మంచిర్యాల జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులు స్పందించి ఇక్కడి నుండి



అక్రమ బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలను నిలిపి వేయాలని ఇటుకబట్టి యజ మానులు కోరు తున్నారు. వారిపై చర్యలు తీసుకుంటాం మంచిర్యాల్ ఎక్సైజ్ అధికారి..మా అధికారులను పంపించి చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హామీ..ఈ విషయమై ఎక్సైజ్ అధికారి మంచిర్యాల దృష్టికి తీసుకువెళ్లగా మా అధికారులను పంపించి చట్టరీత్యాచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# శ్రీరామకాలనీ మెయిన్ వాల్ సమస్యను పరిష్కరించిన


**-రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్**

ఉప్పల్,మే 02హిందూస్థాన్ మీడియా

రామంతపూర్ శ్రీ రామకాలనీలో స్ట్రీట్ నెంబర్-15లో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న మెయిన్ వాల్ సమస్యకు ఇక పూర్తిగా చెక్ పడింది.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ,సమస్య పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండే రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ స్వయంగా సంఘటన స్థలానికి చేరుకుని,అధికారులతో సమన్వయం చేస్తూ



దగ్గరుండి పనులు పూర్తి చేయించారు.ఈ సమస్యపై నిర్లక్ష్యం చూపిన అధికార వ్యవస్థకు గట్టి సందేశం ఇస్తూ,ప్రజల హక్కుల కోసం పోరాడే నిజమైన నాయకుడు ఎవరో మరోసారి మహమ్మద్ రఫీక్ నిరూపించారు. మాటలతో కాదు పనులతోనే సమాధాన ప్రజల సమస్యలపై రాజీ లేదు... పరిష్కారం వరకు



పోరాటం కొనసాగుతుందని ట్రాఫిక్ వెల్లడించారు.

## రాష్ట్ర 2వ స్థాయి రాంక్ సాధించిన న్యూజెన్ హైస్కూల్ విద్యార్థి థియా సాత్త్విక్ కు అభినందనల వెల్లువ



నాంపల్లి,హైదరాబాద్, మే 02 హిందూస్థాన్ మీడియా

గుడిమల్కాపూర్ ప్రాంతంలో గల న్యూజెన్ హైస్కూల్ విద్యార్థి థియా సాత్త్విక్ 10వ తరగతి పరీక్షల్లో రాష్ట్ర 2వ స్థాయి రాంక్ సాధించిన సందర్భంగా అభినందనలు వెల్లువెత్తాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ స్వేతా కాపూరి పర్యవేక్షణలో పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతుధులుగా విద్యాశాఖ ఆర్.జే.డీ సోమిరెడ్డి,అతుధులుగా హైదరాబాద్ డి.ఈ.ఓ రోహిణి,డిప్యూటీ ఈ.ఓ గోల్కొండ బాలునాయక్,డీఈవో నాంపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని రాష్ట్ర స్థాయిలో రెండో స్థానాన్ని సాధించిన థియా సాత్త్విక్ ను అభినందిస్తూ,పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్ రవికుమార్ కాపూరి అతిధులను మర్యాద పూర్వకంగా శాలువాలతు సత్కరించారు.10వ తరగతి 2025.26 సంవత్సరంకు 231మంది విద్యార్థిని, విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు వ్రాయగా 226మంది విద్యార్థులు ఉతీర్ణత సాదించారని అదితమకు ఎంతో గర్వంగా ఉందన్నారు.

## సేవాలాల్ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులకు సన్మానం



నిజాంపేట,మే 02 హిందూస్థాన్ మీడియా

మండల పరిధిలోని జడ్ చెరువు తాండ గ్రామంలో శ్రీసేవాలాల్ మహారాజ్ జగదాంబ దేవి ఆలయ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ చైర్మన్ మంగ్య నాయక్,వైస్ చైర్మన్ రవీందర్ నాయక్,రాజేష్ నాయక్,కరోబార్ రాజునాయక్,లను యువశక్తి యూత్ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆలయం నిర్మించుకొని 8సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున కమిటీ సభ్యులను సన్మానించడం జరిగిందని తాండవాసులకు జగదంబ సేవలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు బాల్య,యువశక్తి యూత్ చైర్మన్ కిషన్, వైస్ చైర్మన్ సోమల నాయక్,భాస్కర్ నాయక్, నరేందర్,వికాస్, మహదేవ్,రవి,రమావతార సింగ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ కు నివాళులర్పించిన నాయకులు

**-ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ అనుచరుడు వీరన్న.**



కారేపల్లి,మే02హిందూస్థాన్ మీడియా

కారేపల్లి మండల పరిధిలోని అప్పయగూడెం గ్రామానికి చెందిన వట్టం సుధాకర్ ఇటీవల మృతి చెందారు.శనివారం దశ దిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ ఆదేశాల మేరకు మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న కొంత అర్థక సహాయాన్ని ఆగ్రామ పెద్ద ఈసం విష్ణు చేతుల మీదుగా మృతుని భార్య మంగా చేతికి అందచేయడం జరిగింది.ఈ సంధర్భంగా వీరన్న మాట్లాడుతూ...పేద కుటుంబానికి అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉండాలని అన్నారు. జర్నలిస్టుగా, రాజకీయంగా ఉన్న నా వంతు సహాయం చేస్తున్నట్లు తెలిపారు.నేను ఈ మండలంలో పుట్టినందుకు గర్వంగా ఉందని, పేదలకు సహాయం చేయడంలో సంతృప్తి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యం, రామ్మూర్తి, రామరావు, నాగేంద్రబాబు, వాంకుడోత్ విజయ్, భూక్యా రాంకీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ గంద్రాతి సతీష్ కు మరిపెడ బిఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

మరిపెడ,మే 2హిందూస్థాన్ మీడియా

ఇటీవల మరిపెడ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గంద్రాతి సతీష్ ను మరిపెడ



బిఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ సత్యవతి యుగంధర్,మాజీ కౌన్సిలర్స్ ఎడెల్లి పరశు రాములు,బానోత్ కిషన్ నాయక్,బయ్య బిక్షం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడెల్లి ఉప్పలయ్య,ఎడెల్లి అశోక్,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గోల్కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్తంభాలకు అల్లుకున్న పిచ్చి మొక్కల తొలగింపు



నిజాంపేట, మే02 హిందూస్థాన్ మీడియా

మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న పిచ్చి మొక్కలను సిబ్బంది తొలగించారు.ఏఈ గణేష్ మాట్లాడుతూ...అంతరాయం లేని విద్యుత్ అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వం 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తోందని, వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు. లైన్ల నిర్వహణలో భాగంగా చేపట్టిన ఈ పనుల ద్వారా సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

## కామారెడ్డి నియోజకవర్గ సమీక్ష సమావేశం

-పాల్గొన్న షబ్బీర్ అలీ



కామారెడ్డి,మే02హిందూస్థాన్ మీడియా

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 57వ రోజు పురోగతిపై సంబంధిత అధికారులు సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి కామారెడ్డి, రాజంపేట, బిక్నూర్, దోమకొండ, బీబీపేట,మాచారెడ్డి, రామారెడ్డి మండలాలకు చెందిన అధికారులు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో గత 57 రోజులుగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందించిన సేవల వివరాలను సమర్పించారు.శాఖల వారీగా లక్ష్యాల సాధన, పురోగతి,ఇంకా పూర్తి చేయాల్సిన పనులపై చర్చించి రాబోయే రోజుల్లో మరింత చురుకుదనంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికి సంబంధించిన వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం రూ.71,97,307 విలువైన చెక్కును కామారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట, బిక్నూర్, దోమకొండ, బీబీపేట, మాచారెడ్డి, రామారెడ్డి, కామారెడ్డి మండల సమాఖ్య అధ్యక్షులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు ప్రభుత్వ లక్ష్యాల సాధనలో ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు.

## పారిశుధ్య పనులు పక్కగా నిర్వహించాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి
-12వ వార్డులో కొనసాగుతున్న పారిశుధ్య పనులు పరిశీలన..



మరిపెడ,మే02 హిందూస్థాన్ మీడియా

మరిపెడ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు పక్కగా నిర్వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.శనివారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ. పట్టణంలో పారిశుధ్య పనులు సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ప్రతి వార్డులో చెత్తా చెదారంతో పాటు మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. పారిశుధ్యం సక్రమంగా అమలయితేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలు సూచించారు.

# చిల్కానగర్,బీరప్పగడ్డ డివిజన్లోని అన్ని ఉద్యానవనాలకు మహర్దశ





-మాజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్
-బాలాజీఎంక్లేవ్, రాఘవేంద్రనగర్ కాలనీ ఉద్యానవనాలలో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాలగీత

ఉప్పల్,మే 02 హిందూస్థాన్ మీడియా

బాలాజీ ఎన్క్లేవ్,రాఘవేంద్రనగర్ కాలనీలలో ఉద్యానవనాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి పనులను చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ శనివారం పర్యవేక్షించారు.అనంతరం వారు మాట్లాడుతూ.బాలాజీ ఎన్క్లేవ్, రాఘవేంద్రనగర్ కాలనీల మధ్యలో ఉన్న ఉద్యానవనంలో వాకింగ్ ట్రాక్,బెంచీలు,పూల మొక్కలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలుపుతూ వీటితో పాటు ఈ ఉద్యానవనానికి సీనియర్ సిటిజన్స్ ఉద్యానవనంగా నామకరణ చేసి ఇందులో సీనియర్ సిటిజన్స్ కు క్యారమ్స్,చెస్, లాంటి ఇండోర్ గేమ్స్ ఆడుకునే విధంగా నూతన బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా చిన్నపిల్లలకు ఆట పరికరాలను కూడా ఏర్పాటు చేస్తామని,ముఖ్యంగా మహిళలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయమని కాలనీ మహిళలు కోరడం జరిగిందని వాటిని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ ఉద్యానవనంలో మధ్యలో గజబోను ఏర్పాటు చేస్తామని తెలిపారు.అదేవిధంగా ఆర్టికల్చర్ సిబ్బందితో మాట్లాడుతూ...పనులను త్వరత గతిన పూర్తి అయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని వచ్చే వారంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఈ ఉద్యానవనాన్ని ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,జగన్,కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,రమణ గుప్తా, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది బాలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళిక ఉప్పల్ నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం





-ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్,మే02హిందూస్థాన్ మీడియా

ఉప్పల్ నియోజకవర్గస్థాయి సమావేశం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,ఉప్పల్ జోనల్ కమిషనర్ ఉప్పల్ జోన్ రాధిక గుప్తా,డిఆర్డిఓ మేడ్చల్ డిస్ట్రిక్ట్ సాంబశివరావు స్పెషల్ ఆఫీసర్, ఉప్పల్ సర్కిల్ డిసి శైలజ,ఆర్టీవో అధికారి రవీందర్ రెడ్డి, ఎంఈఓ రామారావు, ఉప్పల్ తహసిల్దార్ ఉప్పల్ పూల్ సింగ్ చౌహన్ తదితర అధికారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగినది. తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతమైన జయ జయహే జనని జయకేతనం అనే పాటను ఆలపించారు. ఉప్పల్ నియోజకవర్గస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి సందేశం చదివి వచ్చినవారికి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రతి విభాగంలో జరిగిన అభివృద్ధి పనులు, పలు కార్యక్రమాలు సంక్షేమ పథకాలు మొదలగు అంశాల గురించి ఉప్పల్ సర్కిల్ డిసి శైలజ అందరికి వివరించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన పలు అభివృద్ధి పనులపై వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు.ఈ సమీక్షలో భాగంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.అధికారులందరూ ఎమ్మెల్యే సూచించిన పలు అంశాలను జాగ్రత్తగా స్వీకరించి తొందర్లోనే పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యేతో చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎమ్మెల్యేతో బోరు పర్మిషన్ల గురించి ఇబ్బంది ఉందని చెప్పారు.ఈ విషయంపై ఎమ్మెల్యే ఎమ్మార్వోని అడగగా వారు తక్షణమే స్పందించి బోర్ పర్మిషన్లు తొందరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ ఏ.ఈ.ని అడగగా అతను స్పందించి ఎమ్మెల్యేకి ఎల్వన్ఎల్ టు ఎల్ త్రీ మూడు రకాలుగా లబ్ధిదారుల జాబితా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఎల్.వన్ జాబితా లబ్ధిదారులు విచారణ జరుగుతుందని,త్వరలోనే వారికి మంజూరు పత్రాలు అందజేస్తామని తెలియజేశారు. ప్రభుత్వ స్కూల్ ల గురించి ఎంఈఓ రామారావుని అడగగా ప్రస్తుతం ప్రభుత్వ స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం పెడుతున్నామని వివరించారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ సర్కిల్,కాప్రా సర్కిల్,నాచారం సర్కిల్,లకు



సంబంధించిన 66మహిళా సంఘాలకు ఆరుకోట్ల 66 లక్షల రూపాయలు బ్యాంకు రుణాలకు సంబంధించి శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి చెక్కురూపంలో మహిళా సంఘాలకు అందజేయడమైనది.కళ్యాణ లక్ష్మిపథకానికి సంబంధించి ఉప్పల్ తహసిల్దార్ ని అడగగా ప్రస్తుతం 33మంది లబ్ధిదారులు చెక్కులు ఉన్నాయని తెలియజేశారు.అంతేకాకుండా గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మిపథకానికి సంబంధించి ఏఇయర్ ఎంతమందికి చెక్కులు ఇచ్చామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మహిళా సంఘాలకు సంబంధించిన అధ్యక్షురాలు, సెక్రటరీలు, సీనియర్ సిటిజన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్, పబ్లిక్ రిప్రజెంటీటివ్స్ తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ గ్యాస్పై విధించిన రూ.993పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలి

-గ్యాస్ ధర పెంపుతో ప్రజలు,చిన్న వ్యాపారులకు మరింత భారం..
-సిపిఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్

మరిపెడ,మే02 హిందూస్థాన్ మీడియా

కమర్షియల్ గ్యాస్పై విధించిన రూ.993 పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ డిమాండ్ చేశారు.శనివారం మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కమర్షియల్ గ్యాస్ ధరలను ఒక్కసారిగా రూ.993 పెంచిన నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఈ పెంపు ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు,చిన్న వ్యాపారులకు మరింత భారంగా మారిందని ఆయన పేర్కొన్నారు. హోటళ్లు,టిఫిన్ సెంటర్లు, టీస్టాళ్లు వంటి చిన్న వ్యాపారాలు పెరుగుతున్న ఖర్చులతో ఇప్పటికే కుదేలవుతున్నాయని, ఈ భారీ ధరల పెంపు కారణంగా అవి మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.దీనివల్ల వేలాది కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు.గ్యాస్ ధరల పెంపు ప్రభావం నేరుగా సామాన్య ప్రజలపై పడుతూ,ఆహార పదార్థాల ధరలు మరింత పెరగడానికి దారితీస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం సామాన్య ప్రజలపై భారం మోపే విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు ప్రజల్లో ఆగ్రహాన్ని పెంచుతాయని, వెంటనే ఈధరల పెంపును వెనక్కి తీసుకోకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.కమర్షియల్ గ్యాస్పై విధించిన రూ.993 పెంపును వెంటనే రద్దు చేయాలని,చిన్న వ్యాపారులకు ప్రత్యేక సబ్సిడీ అమలు చేయాలని,గ్యాస్ ధరల నియంత్రణకు శాశ్వత విధానం ప్రకటించాలని, పెరిగిన ధరలపై




సమగ్ర సమీక్ష నిర్వహించి వెంటనే తగ్గింపు చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించాలని అబ్దుల్ రషీద్ డిమాండ్ చేశారు.

# మెడికల్ సీట్ల పేరిట మోసాలు జరుగుతున్నాయి,తల్లిదండ్రులారా జాగ్రత్త

**-ఆడాల ప్రణయ్ కుమార్.**

నాంపల్లి, హైదరాబాద్, మే 02 హిందూస్థాన్ మీడియా

సమాజంలో వైద్య వృత్తికి ఉన్న అపారమైన గౌరవం,వృత్తిపై ఉన్న ఆసక్తిని పెట్టుబడిగా మార్చుకోవాలని,మెడికల్ సీట్ల పేరిట మోసాలు చూస్తున్న కేటుగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ కార్యదర్శి,న్యాయవాది ఆడాల ప్రణయ్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులారా జాగ్రత్త అని హితవు పలికారు.ఈ సందర్భంగా ఆడాల ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ...నీట్ లో మీ పిల్లలకు తక్కువ మార్కులు వచ్చినా మేనేజ్మెంట్ కోటాలో తక్కువ ధరకే దేశ,విదేశాల్లో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని,అతి తక్కువ ఖర్చుతో వైద్య విద్య పూర్తి చేయవచ్చని నమ్మబలికే దళారుల మాటలు విని మోసపోవద్దు అన్నారు.గతంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి ముఠాల వల్ల ఎందరో తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుని, విద్యార్థులు తమ విలువైన విద్యా సంవత్సరాన్ని కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఏదైనా విదేశీ యూనివర్సిటీకి వెళ్లాలనుకునే ముందు ఆ కాలేజీకి భారత ప్రభుత్వ నేషనల్ మెడికల్ కమిషన్ గుర్తింపు ఉందా,లేదా అని అధికారిక వెబ్సైట్లో మీరే స్వయంగా సంప్రదించి తెలుసుకోవాలన్నారు.అడ్మిషన్ల పేరుతో దళారుల చేతికి నగదు రూపంలో లక్షల రూపాయలు ఇవ్వవద్దని,ఫీజులు ఇతరాత్ర ఏవైనా చెల్లించేది ఉంటే నేరుగా సంబంధిత యూనివర్సిటీ,కాలేజీ బ్యాంక్ ఖాతాలకే చెల్లింపులు జరపాలన్నారు.విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి సాధించిన ఫలితాలను,మీ భవిష్యత్తు కలలను ఈనకిలీ ఏజెంట్ల చేతుల్లో పెట్టి ఆందోళనకు గురికావద్దని ఆడాల ప్రణయ్ కుమార్ సూచించారు.మీ పిల్లలను డాక్టర్లుగా చూడాలనే ఆశతో మోసగాళ్ల మాయమాటల ఉచ్చులో పడకండని,ఎంబీబీఎస్ సీట్ల పేరుతో ఎవరైనా మిమ్మల్ని సంప్రదించినా,డబ్బుల కోసం వేధిస్తున్నా సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండని ఆడాల ప్రణయ్ కుమార్ సూచించారు.



# మేడేను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి విప్లవ అభినందనలు

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దుండి వీరన్న**

మరిపెడ, మే02 హిందూస్థాన్ మీడియా

ఊరూరా వాడవాడనా మేడే సందర్భంగా కార్మిక కర్షక ప్రతిరూపమైన ఎర్రజెండాను ఎగరవేసిన వివిధ రకాల కార్మిక వర్గానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దుండి వీరన్న హృదయపూర్వక విప్లవ అభినందనలు తెలిపారు.శనివారం మరిపెడ మండల కేంద్రంలో కొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ...మరిపెడ మండల కేంద్రంలో30 గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు జరిగాయన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న బిల్డింగ్ రంగ కార్మికులకు హమాలీ కార్మికులకి అంగన్ వాడి వర్కర్లకు,ఆశ వర్కర్లకు,రిక్షా కార్మికులకు,ఆటో కార్మికులకు స్ట్రీట్ వండర్స్ కు,గ్రామపంచాయతీ కార్మికులకు, మున్సిపాలిటీ కార్మికులకు,విద్యార్థులకు, మేధావులకు, ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులతో పాటు ప్రతి ఒక్కరికి మరిపెడ మండల, కమిటీ ప్రజా సంఘాల తరుపున హృదయపూర్వక విప్లవ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా దుండి వీరన్న మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ కార్మికుల్ని వారి కష్టాన్ని అప్పనంగా బడా బుజ్జువ పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి కార్మికులు ప్రాణాలువడ్డీ సాధించిన హక్కుల్ని బిజెపి ప్రభుత్వం తమ ఉక్కు పాదాలతో తొక్కి లేబర్ కోడ్స్ పేరుతో కార్మికుల్ని కట్టు బానిసలుగా తయారు చేయడం కోసం బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో వివిధ సంఘాలతో జండా ఆవిష్కరణలు చేశారు. అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరిపెడ మండల కార్యదర్శి కుమ్మరి కుంట్ల జ్యోతి సిఐటియు నాయకులు జండా ఎగరవేశారు.కొండ ఉప్పలయ్య, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు బానోత్ మల్సూర్, మరిపెడ మున్సిపాలిటీ నాయకులు శ్రీను, ఆటో యూనియన్ నాయకులు యాకూబ్,పెయింటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుధాకర్, మార్బుల్ యూనియన్ సీనియర్ నాయకులు పటాన్ పాషా, హమాలి వర్కర్ శీనన్న,అబ్బాయిపాలెం గ్రామంలో అబ్బాయిపాలెం సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ అధ్యక్షులు జినక జామూర్తి, ఎల్లంపేట హమాలి వర్కర్ సీనియర్ నాయకులు దాసరి దర్గయ్య, బిల్డింగ్ వర్కర్ సీనియర్ నాయకులు కూరపాటి రమేష్, రాంపురం గ్రామంలో సిఐటియు నాయకులు పసుపులేటి యాదగిరి,చిల్లంచర్ల గ్రామంలో దూడపాక ఉపేందర్, నీలికుర్తి గ్రామంలో కామినేని సుబ్బారావు, అనెపురం గ్రామంలో రంజు, గిరిపురం పరుశురాం, తానంచర్ల పోలేపాక వెంకన్న, గుండెపుడి సత్య నా రాయణ, మరిపెడ బి.లింగన్న, తానంచర్ల వాల్యతండ టి.భాస్కర్, ధర్మారం వద్దకొండ మైసయ్య, ఉల్లేపెల్లి సంద్ర బిక్షం,జిల్లా గోపి రమేష్, పూసల తండా వాసుఅమ్మునాయక్, తండనాయక్ బిక్కు,దారావత్ తండా దారావత్ వెంకన్న, బావోజిగూడెం ఎల్లయ్య,తదితర గ్రామాలలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కష్టజీవుల కల్పవృక్షమైన ఎర్రజెండాను ఎగరవేసి అమరవీరులకు జేజేలు పలికారు. అమరవీర త్యాగాలను ముందుకు తీసుకెళ్తామని వారు ముక్తకంఠాలతో నినాదాలు ఇచ్చారు.విప్లవం వర్ధిల్లాలని కార్మిక కర్షక ఐక్యత వర్ధిల్లాలని,కార్మికులంతా ఐక్యం కావాలని ఈ సందర్భంగా వాళ్ల గ్రామాలలో డప్పు సప్పులతో ర్యాలీలు చేస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీలు నాయకులు పాల్గొని మేడేను గ్రామాలలో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కార్యదర్శి కుమ్మరి కుంట జ్యోతి, మండల నాయకురాలు ఉమా,ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వద్దకొండ ఉపేందర్, మండల నాయకురాలు సునీత,మండల నాయకులు జినక సైదులు,జనక జామూర్తి,బండ వీరస్వామి, యాదగిరి,సుంకర వెంకన్న,కొండ వెంకన్న,వాసు బిక్కు,రాంబాబు,బిక్షం,యాదగిరి వెంకన్న,ఎల్లయ్య, బురహాన్ పురం శ్రీను,పోలేపాక వెంకన్న,దూడపాక రాములు తదితరులు పాల్గొన్నారు.




# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రతి గడపకు సంక్షేమపథకాలు అందాలి

**-తెలంగాణలో ప్రజాపాలన బేష్..**
**-ప్రజాపాలన ఇదే స్ఫూర్తితో కొనసాగించాలి..**
**-ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై సమీక్ష..**
**-ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్**

రాజేంద్రనగర్,మే 02 హిందూస్థాన్ మీడియా

తెలంగాణలో ప్రజాపాలన బేష్ గా కొనసాగుతున్నదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు.ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో బాగంగా శనివారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధ్య క్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాల అందించే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు.అందులో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం,గృహలక్ష్మి,సన్న బియ్యం లాంటి పథకాలన్నీ తీసుకువచ్చి ప్రతి గడపకు సంక్షేమ పథకాల అందిస్తున్నట్లు తెలిపారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా అధికారులు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ అన్ని రకాల అభివృద్ధి పనులను గుర్తించినట్లు పేర్కొన్నారు. గతంలో రాజేంద్రనగర్ ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఎంతో దూరంలో ఉన్న కొల్లూర్ లో కట్టించారని,నేడు ఉన్న గ్రామంలోనే స్థలం ఉంటే రూ.5లక్షలు ఇచ్చి ఇల్లు కట్టుకునే సౌకర్యం కల్పిస్తున్నారని,అలా శంషాబాద్ మండలంలో 1146 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షల జీవితభీమా సౌకర్యం కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.మణికొండలో రూ.100 కోట్లతో డ్రైనేజీ పైపులైన్ల సౌకర్యం చేయడానికి ముందుకు రావడం సంతోషకరమన్నారు.రూ.70 కోట్లతో శాస్త్రీపురం పై ఓవర్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు మైలార్దేవపల్లి నుంచి దుర్గానగర్ వరకుపై ఓవర్ నిర్మాణానికి రూ.330 కోట్లు మంజూరైనాయని,ఆ పనులు త్వరలోనే ప్రారంభమౌతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా రాణిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తున్నారని కితాబునిచ్చారు.పాఠశాలలో స్వీపర్లు, వాచ్మెన్ కావాలని కోరడం జరిగిందని, ముఖ్యమంత్రిదానికి సానుకూలంగా స్పందించారన్నారు. రైతు భరోసా ద్వారా నియోజకవర్గంలోని 8,209 మందికి రూ.1196 కోట్లను అందజేయడం జరిగిందని,రైతు భీమా పథకం ద్వారా 81మంది లబ్దిదారులకు రూ.4.05కోట్లను కేటాయించామన్నారు. రూ.500 వంట గ్యాస్ సబ్సిడీని 19,162మందికి నియోజకవర్గంలో ఇచ్చారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రూ.59.15 కోట్ల లాభం మహిళలకు జరిగిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,38,143 సర్వీసులకు 200 యూనిట్ల లోపు కరెంటును ఫ్రీగా ఇవ్వడం జరిగిందని, ద్వారా నియోజకవర్గానికి రూ.42.16 కోట్లు లాభం జరిగిందన్నారు.శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వపాలన చాలా బాగుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తెల్లరేషన్ కార్డులు ఇచ్చారని,ఇంకా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును ఇస్తే బాగుంటుందన్నారు. పేదలకు ఇస్తున్న ఇండ్ల వద్ద మరమ్మత్తులు ప్రభుత్వం ద్వారానే చేయించాలన్నారు. మెడికల్ షాప్ లలో మత్తు మాత్రలు యువత కొనుగోలు చేస్తుందని,దాని ద్వారా యువత జీవితాలు నాశనం అవుతున్నాయని, ఎక్సైజ్ అధికారులు మెడికల్ షాప్లలో తనిఖీలు నిర్వహించి మత్తును కలిగించే మాత్రలను సీజ్ చేయాలన్నారు. చిన్నారులకు వాహనాలు ఇవ్వకుండ తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో పారిశుద్య విభాగంతో పాటు అని విభాగాలలో సిబ్బందిని నియమించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో పేదవారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్దిగా ఉందన్నారు. 200యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల ను కేటాయిం చడం,రేషన్ కార్డులు ఉన్న వారికి సన్న బియ్యం అందజేయడం లాంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతు వస్తుందన్నారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్రెడ్డి ప్రభుత్వం ద్వారా అం దజేస్తున్న సంక్షేమ పథకాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ కె చంద్రకళ, రాజేంద్రనగర్, శంషాబాద్, గండిపేట్ తహసీల్దార్ లు బి.రాములు, దత్తు, శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు మల్లారెడ్డి, సురేందర్ రెడ్డి, శంషాబాద్ ఎక్సైజ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, శంషాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గంద్ర దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# హిందూ మహా సమ్మేళనన్ని విజయవంతం చేయాలి

**-మల్లెల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్,మే02 హిందూస్థాన్ మీడియా

హిందూ మహా సమ్మేళనానికి సంబంధించిన ముందస్తు సమావేశం శనివారం శివరాంపల్లి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించారు.మే16 శనివారం సాయంత్రం శివరాంపల్లిలో హిందూ మహా సమ్మేళనాన్ని నిర్వహించేందుకు తీర్మానించారు. ఈ సమావేశంలో ధర్మపరిరక్షణతో పాటు సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించే అంశాలపై ప్రధానంగా చర్చించారు.గ్రామ పెద్దలు, యువత, స్థానిక ప్రతినిధులు కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొని, ప్రధాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు తమ విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఐక్యత, సాంస్కృతిక విలువలు సామూహిక బాధ్యతల ప్రాముఖ్యతను స్పష్టంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమం పూర్తిగా సామాజిక సమరస్యత, సమాజ శ్రేయస్సు కోసమే నిర్వహించబడుతోందని, ఈ కార్యక్రమానికి ఎలాంటి రాజకీయ సంబంధం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.చంద్ర రెడ్డి,నిర్వాహక కమిటీ సభ్యులు,శివరాంపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# నకిలీ,నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల,మే02 హిందూస్థాన్ మీడియా

నకిలీ,నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కలుపు మందులు, నకిలీ, నిషేధిత విత్తనాల నియంత్రణపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మీరటి రాజేశ్వరిలతో కలిసి హాజరై వ్యవసాయ,పోలీస్,రెవెన్యూశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రైతు సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని,ఈ క్రమంలో రైతులకు నమ్మకమైన,అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.నకిలీ,నిషేధిత విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,ఈ పరిస్థితులలో వారిని నాణ్యమైన విత్తనాల వినియోగం వైపు మళ్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నకిలీ విత్తనాలు నియంత్రణపై టాస్క్ ఫోర్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని,విత్తన, క్రిమిసంహారక విక్రయ డీలర్లు,దుకాణాలను తనిఖీ చేయాలని, నిబంధనలు పాటించని వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఈ రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని, పంట సాగులో శాస్త్రీయ,సేంద్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ...నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయం, వినియోగం నియంత్రణపై సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.గత సంవత్సరం నకిలీ విత్తనాల లభ్యత ఆధారంగా నకిలీ విత్తనాలను నిల్వచేసే ప్రాంతాలను గుర్తించి తనిఖీలు చేపట్టాలని తెలిపారు.





# 5న ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

మందమర్రి,మే02హిందూస్థాన్ మీడియా

పట్టణ పురపాలక సంఘ పరిధిలోని షెడ్యూల్ కులాల (ఎస్సీ))అభ్యర్థులకు 2025--26ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్పొరేషన్ రుణాల మంజూరుకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా మే 5న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పుర పాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా ఇంటర్వ్యూ ఆధారంగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.అంతర్జాలంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సి ఉంటుందని, అభ్యర్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్,ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు,విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జిరాక్స్ జత,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో మున్సిపల్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

